01ATP10F_01ATP10F.qxd 10-12-2025 PM 11:07 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 11 డిసెంబర్ 2025 పేజీలు: 04

కొబ్బరి అభివృద్ధిపై రైతులకు బ్లాక్ స్థాయి అవగాహన సదస్సు

- కొబ్బరి తోటల పెంపకం ద్వారా ఆర్థిక అభివృద్ధి - కేంద్ర కొబ్బరి బోర్డ్ డెవలప్మెంట్ అధికారి శరత్

మాట్లాడుతున్న అధికారి దృశ్యం ,సెంట్రల్ బోర్డ్ అధికారికి సన్మానం దృశ్యం

అమరాపురం డిసెంబర్10 ప్రభాతవార్త

దేశంలోనే కొబ్బరి అత్యధిక దిగుబడి కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పేరుగాంచినట్లు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్లో మరింత కొబ్బరితోటల పెంపకానికి కృషి చేస్తున్న ట్లుఆంధ్ర తెలంగాణ రాష్ట్ర కొబ్బరి బోర్డు డెవల ప్మెంట్ అధికారి శరత్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గౌడనకుంట ప్రాథమిక పాఠశాల ఆవరణంలో కొబ్బరి తోటల పెంపకంపై అవగాహ న కార్యక్రమాన్ని బుధవారం మండల వ్యక్ర రైతు ల సంఘం అధ్యక్షుడు ఉగ్రనరసింహ అధ్యక్షతన ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా విచ్చేసిన అధికారులకు మాజీ చెరువు సంఘం అధ్యక్షుడు హనుమంతరాయప్ప,సిద్ధరామప్పలు పూలమాల లు శాలువాతో సన్మానం చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి డెవలప్మెంట్ అధికారి శరత్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కొబ్బరి అభివృద్ధిపై ప్రత్యేక పథకం ద్వారా అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కొబ్బరి నర్సరీ సాగు చేయుటకు సబ్సిడీ ద్వారా ఐదు హెక్టార్లకు ఏడు లక్షలు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఆయన కొబ్బరి చెట్ల పెంపకానికి ఒక చెట్టుకు 350 రూపాయల వంతెన,హెక్టార్కు 160 చెట్లకు 56 వేలువంతున రెండు హెక్టార్లకు సబ్సిడీ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎల్ ఓ డి పి పథకం కింద రైతులకు ఉచితంగా ఎరువులను అందించే కార్యక్ర మాన్ని రైతుసంఘాల ద్వారా అదేవిధంగా కొబ్బరి చెట్లుఎక్కడానికి కార్మికులకు అవగాహన కల్పించ డంతో పాటు ప్రత్యేక మిషన్లను పంపిణీ కొబ్బరి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు రైతులు సంఘా న్ని ఏర్పాటు చేసుకుని కంపెనీ రిజిస్టర్ చేస్తే మూడుకోట్లవరకు సబ్సిడీద్వారా ప్రోత్సహిస్తామ న్నారు. కొబ్బరి తోటలు కలిగిన రైతులకు కెరా సురక్ష బీమాపథకమును ప్రభుత్వం ప్రవేశపెట్టి నట్లు ఆయన వివరించారు. ఒక రైతు 143 రూపాయలు బీమా ప్రీమియంను చెల్లించాల్సి ఉంటుందని, మరణించిన లేదా శాశ్వత వైకల్యం కలిగిన సందర్భంలో7లక్షల రూపాయలు బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించబడునని, అదేవిధం గా పాక్షికవైకల్యం మరియుఆసుపత్రిలో పొందు తున్న ఎడల3.5 లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు. బీమా పథకం కోసం లబ్ధిదారుల దరఖాస్తు ఫారంలో ప్రభుత్వం ప్రత్యేక స్కానర్ సౌకర్యాన్ని కల్పించినట్లు దీని ద్వారానే బీమా రుసుమును చెల్లించవచ్చున్నారు. త్వరలో రైతులను వివిధ ప్రాంతాల్లో సాగు చేస్తున్న కొబ్బరి తోటల సందర్శన నిమిత్తం తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా రైతుల యొక్క సమస్యలను తెలుసుకోవడంతో పాటు దానికి తగు సూచన సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్క రైతు సంఘం అధ్యక్షుడు ఉగ్ర నరసింహ మాట్లాడుతూ కొబ్బరి చెట్ల పెంపకం పై మరియు ప్రభుత్వం అందించే పథకాల పైన పూర్తి వివరాల కోసం సంప్రదించవచ్చని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సచివాలయ హార్టికల్చర్ అధికారిని, మాజీ గౌడనకుంట చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు హనుమంతరాయప్ప తదితరులు మరియు రైతులు పాల్గొన్నారు.

వాజ్ పేయి విగ్రహావిష్కరణ ఏర్పాట్లను మంత్రి పరిశీలన

అటల్మోడీ సుపరిపాలన యాత్రకు మంత్రి సత్యకుమార్ పర్యవేక్షణ

ధర్మవరంటౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని గురువారం జరగనున్న భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం అదేవిధంగా ధర్మవరంలో ప్రారంభం కానున్నఅటల్మోడీ సుపరి పాలనయాత్ర ఏర్పాట్లను బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తోకలిసి మంత్రిసత్యకుమార్యాదవ్ పరిశీ లించారు. ఈ సందర్భంగా సదస్సు ప్రాంగణం, భద్రతాఏర్పాట్లు, ప్రజల రాకపోకలకు సంబంధిం చిన విభాగాలు, వేదిక నిర్వహణ, పార్కింగ్, నీటి, వైద్యసేవలను తదితర అంశాలను సమ గ్రంగా సమీక్షించారు. ఎటువంటి లోపాలులే కుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చేందుకు సంబంధిత అధికారులకు.. సమన్వయ బృందాలకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే రోజే ప్రభుత్వ పాఠశాలలో 10వతరగతి చదువుతున్న విద్యార్థులకు సంస్కృతిసేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్లను పంపిణీకి జరుగుతున్న ఏర్పాట్లను కూడా మంత్రి పరిశీలించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణం రేపు చారిత్రాత్మక రోజు

క్రీడామైదానంలో సభస్థలిని పరిశీలిస్తున్న మంత్రిసత్యకుమార్యాదవ్, బీజేపీనేతలు

అన్నారు. దేశానికి దిశానిర్దేశం చేసిన, విలువల రాజకీయాన్ని నిలబెట్టిన మహానేత అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహాన్ని ప్రజల మధ్య ఆవిష్కరించడం జరుగుతుం దన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ గురు వారం ధర్మవరంలో జరగను న్న కార్యక్రమాలు ప్రజల సంక్షేమానికి అంకితమైన కార్యక్రమాలు ప్రజలబాగస్వామ్యం,శ్రద్ధ, సంఘీ భావానికి అద్దంపడతాయన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్రకార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్రనాయకులు విష్ణువర్ధన్రెడ్డి, జిల్లా అధ్యక్షులు జీవం శేఖర్, నాయకులు హరీశ్ బాబు, సాకే ఓబుశేశు,జింకాచంద్ర,గొట్లూరు చంద్ర,పోతుకుం టరాజు, డోలా రాజారెడ్డి, పాల్గొన్నారు.

పుట్టపర్తి ఖ్యాతిని మరింత పెంచుదాం

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి ఖ్యాతిని మరింత పెంచడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి సాయి ఆరామంలో మున్సిపాలిటీ పరిధిలోని ఆటో డ్రైవర్లు, పండ్లు,పూల, తోపుడు బండ్లు వ్యాపారస్తులతో ,ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టపర్తిలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ఆటో డ్రైవర్లు ప్రతిఒక్కరు క్రమశిక్షణగా వ్యవహ రించాలని, ప్రపంచ ప్రఖ్యాత గాంచిన పుట్టపర్తి ఖ్యాతిని మరింత పెంచాలని పిలుపు నిచ్చారు. గత కొంతకాలం నుండి పార్కింగ్ విషయంలో సమస్యగా ఉందని, ప్రతిఆటో కార్మికుడికి లైసెన్స్ ఇన్సూరెన్స్ కాలపరిమితి మించకుండా నడుచుకో వాలని, పుట్టపర్తి ఆటో కార్మికులు అంటే దేశ విదేశీయులతో వారిపట్ల గౌరవంగా మర్యాదపూ ర్వకంగా నడుచుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి జయంతి ఉత్స వాలలో జిల్లా యంత్రాంగం, ట్రస్టు సభ్యులు,15 రోజులు పాటు అహర్ని షలు కష్టపడి ఉత్సవాలను విజయవంతం చేశారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రోజువారి ఆటో ప్రమాదాల వలన మరణాలు సంభవిస్తున్నాయని, సమాధి దర్శనం సమయాలు ఆటోలను గణేష్ గేటు వద్దనుండి గోపురం గేట్ వరకు నడప రాదని, డి.ఎస్. పి అభ్య ర్థుల మేర ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు స్థల సేకరించి ఇచ్చేందుకు ప్రయత్ని స్తామని తెలిపారు. ఆటో కార్మికుల ఆరో గ్య అభివృద్ధి కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. పూలు పండ్లు వ్యాపార స్తులు తమ వ్యాపారాలను నిజాయి తీగా చేసుకుని వచ్చే పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పలువురికి చెక్కులను ఎమ్మెల్యే, మాజీ మంత్రి అందజేశారు .ఈ కార్యక్ర మంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, డిఎస్పి విజయ్ కుమార్, పుట్టపర్తి సిఐ, టిడిపి నాయకులు రామాంజనేయులు, సామకోటి ఆదినారాయణ, రామారావు కూటమిపాటి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఇప్పట్లో సూపర్వైజర్ పోస్టులు భర్తీ లేనట్లేనా..?

- సెప్టెంబర్లో నోటిఫికేషన్ విడుదల - అదే నెలలో ఇంటర్వ్యూలు కూడా పూర్తి - స్పష్టత లేక ఆందోళన చెందుతున్న అభ్యర్థులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఆ రెండు సూపర్వైజర్ పోస్టులు భర్తీ కి నోటిఫికేషన్ ఇచ్చారు. దరఖాస్తులు స్వీకరించారు. అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు కూడా నిర్వహించారు. కానీ ఇంతవరకు ఎంపిక జాబితా విడుదల కాకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వయోజన విద్యాశాఖ కదిరి డివిజన్లో రెండు సూపర్వైజర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ పోస్టుల భర్తీకి వయోజన విద్యాశాఖ సెప్టెంబర్లో నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ రెండు పోస్టులకు 21 దరఖాస్తులు వచ్చాయి. అందులో వచ్చిన దరఖాస్తులను డీడీ వెంకటేష్ ఆధ్వర్యంలో పరిశీలించి నిబంధనల ప్రకారంగా లేని 8 దరఖాస్తులు తిరస్కరించారు. మిగిలిన 13 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. అదే నెల 11వ తేదీ ఇంటర్వ్యూలు నిర్వహించాల్సి ఉంది. అయితే పలు కారణాలు వలన అదే నెల 19వ తేదీ అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆ ఇంటర్వ్యూలకు ఒక అభ్యర్థి హాజరు కాలేదు. ఇంటర్వ్యూలకు సంబంధించిన ఫైల్ ను జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర వయోజన విద్యాశాఖ కార్యాలయానికి పంపించారు. అయితే ఇతర జిల్లాల్లో కూడా ఆ ప్రక్రియ కొనసాగుతుందని, అన్ని జిల్లాల్లో ప్రక్రియ ముగిసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఎంపిక జాబితాను విడుదల చేస్తామని అప్పుడు ఉన్నతాధికారులు ఆలోచన చేసినట్లు సమాచారం. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఆ ప్రక్రియ ఇప్పటికే ముగిసింది. ఎంపిక జాబితా విడుదల కోసం ఫైలను రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి పంపితే ఇప్పుడు వద్దు మళ్ళీ చూద్దామని చెప్పి ఫైలును పక్కన పెట్టినట్లు ఆ శాఖ ద్వారా అందిన సమాచారం. ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేస్తే రాష్ట్రం లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న, ఉల్లాస్ కార్యక్రమం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న, అక్షర ఆంధ్ర కార్యక్రమం మరింత వేగంగా కొనసాగే అవకాశం ఉంది. అంతేకాకుండా నోటిఫికేషన్ ఇచ్చి దాదాపు నాలుగు నెలలు అవుతుంది. ఇప్పటివరకు ఎంపిక జాబితా విడుదల కాకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే దీనిపై విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ (ఫైల్)

ఓబులాపురం గనుల్లో సుప్రీంకోర్టు కమిటీ పరిశీలన

ఓబులాపురం గనులను పరిశీలించిన సుప్రీంకోర్టు కమిటీ

డి.హిరేహాళ్ డిసెంబర్ 10 ప్రభాతవార్త

వివాదాస్పదంగా మారిన కర్ణాటక, ఆంధ్ర సరిహద్దుల్లోని ఇనుపగనుల్లోని లీజుల సరిహద్దులను సుప్రీం కోర్టు నియమించిన కమిటీ చైర్మన్ రిటైర్డ్ జడ్జి సుధాస్పదులియా ఆధ్వర్యంలో పరిశీలించారు. బుధవారం చైర్మన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మండల పరిధిలోని ఓబులాపురం, హెచ్. సిద్దాపురం పరిధిలోని ఐదు వివాదాస్పద మైనింగ్ లీజుల్లో పర్యటించి లీజుల సరిహద్దులను పరిశీలించారు. సుప్రీం కోర్టు కమిటీ ఓబులాపురం మైనింగ్ పరిధిలోని గాలి జనార్దన్ రెడ్డికి చెందిన ఓఎంసీ 1, ఓఎంసీ 2, ఏఎంసి, హెచ్. సిద్దాపురం పరిధిలోని ఎస్కే మోదీకి చెందిన బిఐపి, మహాబలేశ్వర కు సంబంధించిన వై ఎం మైనింగ్ లీజుల సరిహద్దుల బౌండరీలతో పాటు కర్ణాటక సరిహద్దు బౌండరీలను తనిఖీ చేశారు. గత నెలలో సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ, గనులు భూగర్భ శాఖ, అటవీ శాఖ అధికారులు మైనింగ్ గనుల లీజుల్లో క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలు మేరకు తయారుచేసిన నివేదికల ఆధారంగా సుప్రీంకోర్టు నియమించిన చైర్మన్ గనుల్లో ప్రత్యక్షంగా లీజుల బౌండరీలను పరిశీలించారు. కమిటీ సర్వే బృందం తో పాటు ఆయా లీజుల ప్రతినిధులు ఓఎంసీ ఎండి శ్రీనివాసరెడ్డి, బి ఐ ఓ పి ప్రతినిధులు, వై ఎం ప్రతినిధులతో కలసి మైనింగ్ లీజులను తనిఖీ చేశారు. మైనింగ్ లీజుల తనిఖీల అనంతరం కర్ణాటక బళ్ళారి లో వివాదాస్పదమైన ఐదు మైనింగ్ లీజుల యజమానులతో కమిటీ సమావేశం నిర్వహించి మైనింగ్ లీజుల సర్వే, కమిటీ అధ్యయనం చేసిన అంశాలపై సమావేశం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యుల ద్వారా తెలిసింది. వివాదాస్పదమైన మైనింగ్ లీజుల సరిహద్దుల విషయమై ఈ కమిటీ ఈ నెల 19న నివేదికలను సుప్రీంకోర్టుకు అందజేయనున్నట్లు కమిటీ సభ్యుల ద్వారా తెలిసింది. ఈ పరిశీలనలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణశర్మ, ఆర్డీవో వసంతబాబు, తహసిల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎంజెపి ఏపి గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమీషన్ మెంబర్

- స్టోర్రూం పరిశీలన
- ఎక్స్పైర్ అయిన పాలు, చెడిపోయిన పళ్లీలు దర్శనం
- 10 రోజులుగా విద్యార్థులకు అందని చిక్కీలు
- మెనూ ప్రకారం భోజనాలు వడ్డించడం లేదని పలువురు ఆరోపణ
- స్పందించిన ఫుడ్ కమీషన్ సభ్యురాలు గంజి మలాదేవి

లేపాక్షి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

లేపాక్షి ఎంజెపి ఏపి గురుకుల పాఠశాలను రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యురాలు గంజి మలాదేవి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నేరుగా స్టోర్రూం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె నాణ్యతలేని ఆహార పదార్థాలను పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. కందిపప్పుకు రంగు వేసి ఉందని అవి చాలా నాసిరకం కందిపప్పు అని వెంటనే సంబంధిత గుత్తేదారుకు వెనకకు పంపాలని ఆదేశించారు. పాల ప్యాకెట్లను చూచి ఇవి ఎక్స్పైర్ అయ్యాయి కదా ఎందుకు స్టోర్రూంలో ఉన్నాయని నిలదీశారు. పళ్లీలను చూసి ఇవి కూడా నాసిరకంగా ఉన్నాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మజ్జిగ పరిశీలించి చాలా పలుచగా ఉందని అవసరమైన మేరకు తయారు చేయలేదని ఆమె ప్రిన్సిపాల్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చికెన్ కూడా తక్కువగా వడ్డిస్తున్నట్లు ఆమె సంబంధిత అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను సమావేశపరిచి పలు విషయాలపై రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యురాలు గంజి మలాదేవి విద్యార్థులతో చర్చించారు. పాఠశాలలోని సమస్యలను నిర్భయంగా తెలపాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు భోజనాలు సక్రమంగా ఉండడం లేదని మజ్జిగ అతి తక్కువగా వేస్తారని చికెన్ తగిన పరిమాణంలో ఇవ్వలేదని గత 10 రోజులుగా చెక్కీలు సరఫరా చేయలేదని విద్యార్థులు తెలిపారు. అనంతరం ఎన్హెచ్ఆర్సి సభ్యులు హరిలాల్, రంజిత్కుమార్ లు గంజి మలాదేవికి ఫిర్యాదు చేస్తున్న సమయంలో కొందరు ఉపాధ్యాయులు అడ్డుకొని వీరు పాఠశాలపై తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో అన్ని మంచిగా ఉంటే వారెందుకు ఫిర్యాదు చేస్తారని ఉపాధ్యాయులను హెచ్చరించారు. పది రోజులకు ఒకసారి సంబంధిత జిల్లా అధికారులు అన్ని గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, తూనికలు కొలతలు అధికారులు కూడా పాఠశాలలను తరిఖీ చేయాలన్నారు. చెడిపోయిన ఆహార పదార్థాలు విద్యార్థులకు సరఫరా చేస్తే జరగకూడనిది జరిగితే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో మీరే ఆలోచించుకోవాలని ప్రిన్సిపాల్ సుందర్రాజును హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ సాయిగణేష్, ఏఎస్ఓ సింధు, తూనికలు కొలతల అధికారులు శివశంకర్, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంఈఓ నాగరాజు, కుళ్లాయప్ప, సిఎస్డిటి మోహన్నాయక్, విఆర్ఓలు రాజేష్, హరిత, బిసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

స్టోర్రూంను పరిశీలిస్తున్న ఫుడ్ కమీషన్ సభ్యురాలు గంజి మలాదేవి

రాయదుర్గం పట్టణాభివృద్ధికి రూ.23 కోట్ల మంజూరుకు మంత్రి హామీ

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం రూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలో మురికినీటి కాలువల ఏర్పాటుకు 23 కోట్ల మంజూరుకు మున్సిపల్ శాఖ మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. అమరావతిలోని సి ఆర్ డి ఏ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన మంత్రిని కలిసి రాయదుర్గం పట్టణ అభివృద్ధికి నిర్దేశించిన ప్రణాళిక గురించి చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. 2024 నవంబర్ 30వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేమకల్లు గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి వివిధ అంశాలను ఎమ్మెల్యే తీసుకెళ్లారు. అందులో భాగంగా రాయదుర్గం పట్టణాభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేయాలని విన్నవించారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఒకే ఏడాది కాకుండా దశల వారీగా కొంత మొత్తం చొప్పున మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తపరిచారు. ముఖ్యమంత్రి హామీ మేరకు పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే సంబంధిత ఇంజనీర్లతో చర్చించారు. ముఖ్యంగా మురికినీటి కాలువల ఏర్పాటుకు రూ.53కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ల ద్వారా నివేదికలు తయారు చేయించి ప్రభుత్వానికి పంపారు. అనంతరం వివిధ సందర్భాలలో అధికారులతో ఈ విషయంపై సంప్రదింపులు జరిపారు. అందులో భాగంగా మంత్రి నారాయణను బుధవారం సాయంత్రం కలిసి ఈ అంశాన్ని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి హామీ మేరకు నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ రూ.23 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఓ ప్రకటనలో వివరించారు.



మంత్రి నారాయణతో చర్చిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

వంటగదిని పరిశీలిస్తున్న గంజి మలాదేవి

విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

02ATP27_02ATP27.qxd 10-12-2025 PM 11:08 Page 1

ఎఫ్‌పిఓ బిఓడిలకి టెక్నాలజీ పైన శిక్షణ

బెలుగుప్ప, డిసెంబర్ 10 ప్రభాతవార్త

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

ఎఫ్ ఎకాలజీతో అనుసంధానమైన 16 రైతు సంఘలలో 8 సంఘాల బిఓడిలకి వాటాదారులకి డిజిటల్ గ్రీన్ సంస్థ వాల్‌మార్ట్ ప్రాజెక్ట్ ద్వారా టెక్నాలజీ ఉపయోగించి డేటాను ఎలా ఉపయోగించాలి, ఏ విధంగా డేటాని ఉపయోగించే విధంగా నిర్ణయం తీసుకోవాలి ఇన్‌పుట్, ఔట్‌పుట్, మార్కెటింగ్ బిజినెస్ ఏ విధంగా చేయాలి అనే ప్లానింగ్ ప్రతి ఎఫ్‌పిఓ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఎఫ్‌పిఓ బిజినెస్ ప్లానింగ్, రైతుల డిమాండ్ సప్లై మీద చర్చించారు. ఈ శిక్షణని డిజిటల్ గ్రీన్ నుంచి యశోద నిర్వహించారు. ఎఎఫ్ ఎకాలజీ నుంచి 8 ఎఫ్‌ఓల సిఇఓలు ఎఫ్‌పిఓ మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

ఉరవకొండ రోడ్డులో ఓటర్ మ్యాపింగ్ సర్వే.

కనేకల్లు డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఓటర్ సర్వే నిర్వహిస్తున్న అధికారులు

కనేకల్ పట్టణం లోని బస్టాండ్ పరిసర ప్రాంతంలో రక్తసంబంధికుల ఓటర్ మ్యాపింగ్ సర్వే బుధవారం నిర్వహించారు. ఈ సర్వేను 129 బూత్ నంబర్ పరిధిలో ప్రోజని ఆధ్వర్యంలో చేపట్టారు. బస్టాండ్ ఏరియాలోని అన్ని వీధులను కవర్ చేస్తూ, ఇంటి ఇంటికీ వెళ్లి ఓటర్ల రక్తసంబంధ వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా సచివాలయానికి చెందిన బూత్ లెవెల్ సర్వే ఆఫీసర్ శర్మాస్వలి, 129 బూత్ కన్వీనర్ అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సర్వే ద్వారా కుటుంబాల మధ్య రక్తసంబంధాలను ఆధారంగా చేసుకుని ఓటర్ డేటాను అప్‌డేట్ చేయడం, భవిష్యత్ ఎన్నికల్లో సమగ్ర ఓటర్ జాబితా తయారీకి ఉపయోగపడేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

రాయదుర్గం రూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్చార్జి ప్రిన్సిపల్

రాయదుర్గం స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ , ఎన్సిసి మరియు రాజనీతి శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విశ్వ మానవ హక్కుల ప్రకటనలో ని ముఖ్యమైన ఆర్టికల్స్, మన రాజ్యాంగంలో పొందుపరచబడిన హక్కులు గురించి తెలుసుకొని హక్కుల ఉల్లంఘన జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనఉందని తెలియజేశారు. ఇతరుల హక్కులకు భంగంకలిగించే విధంగా హక్కులు ఉపయోగించుకుంటానంటే అది సరైనవిధానం కాదని అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు బాబు తదితరులుమాట్లాడుతూ విద్యార్థులు తమహక్కులగురించి తెలుసుకుంటూనే తమ కుటుంబాలను కూడా చైతన్యవంతం చేయాలని అన్నారు. నేనే రాజ్యం అనే నిరంకుశ చక్రవర్తుల మానవ హక్కుల ఉల్లంఘన చరిత్ర నేపథ్యం నుంచి మరియు తర్వాత కాలంలో జరిగిన మానవ ఉల్లంఘన నుంచి మానవ హక్కులను కాపాడే ఉన్నత ఆశయంతో ఐక్యరాజ్యసమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసిందన్నారు. ప్రభుత్వాలు ప్రజల హక్కులను కాపాడే బాధ్యతను నూటికి నూరు శాతం తీసుకోవాల్సి ఉందని, మానవ హక్కుల ఉల్లంఘన అనేది అభివృద్ధి నిరోధకమన్న సత్యాన్ని సభ్యసమాజం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పరిషా ఫిర్దోస్, జి.బాబు, యమ్. లక్ష్మీనారాయణ, విజయ్ కుమార్, రఘు, హరికుమార్, ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ, జి.కోదండరాములు సి. దొడ్డ నాగప్ప మరియు ఎన్సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పూర్తయిన కోటి సంతకాల సేకరణ

సంతకాల పుస్తకాలు చూపుతున్న నాయకులు

హిందూపురం టౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఏపీలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయాన్ని నిరసిస్తూ హిందూపురం నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ ప్రక్రియ విజయవంతం చేసినట్లు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి వెల్లడించారు. బుధవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, ఫయాజ్ భాష హాజరయ్యారు. నాడు వైఎస్ జగన్ సీఎం గారు ఉన్నప్పుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రాష్ట్రంలో ఏర్పాటు చేయగా వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేట్ వాళ్లకు అప్పగించేలా నిర్ణయం చేసిందని దీనివల్ల పేదలకు మెరుగైన వైద్యం అందకుండా చేస్తున్నారన్నారు. అందుకే పార్టీ అధిష్టానం ఆదేశ లమేరకు నియోజకవర్గంగా అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి సంతకాలను సేకరించినట్లు చెప్పారు. వీటిని జిల్లా కేంద్రం పుట్టపర్తికి తరలిస్తున్నామని తదుపరి రాష్ట్రమంతా సేకరించిన పుస్తకాలను రాజ్ భవన్ కు తీసుకెళ్లి అందించడం జరుగుతుందన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జేదీవుల, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, మండలాల కన్వీనర్లు రాము, నిస్సార్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆరు మంది పేకాట రాయుల్ల అరెస్ట్ 36 వేలు స్వాధీనం

బ్రహ్మసముద్రం డిసెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డిఎస్పీ పి. రవిబాబు పర్యవేక్షణలో కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠేశ్వర్ బ్రహ్మసముద్రం ఎస్సై జి నరేంద్ర కుమార్, కంబదూర్ ఎస్సై లోకేష్ బ్రహ్మసముద్రం పిఎస్ఐ పిచైతన్య స్వరూపిణి సిబ్బందితో పాటు ముప్పల కుంట నుండి కళ్యాణదుర్గం పోవు రోడ్డులో ముప్పలకుంట ఫారెస్ట్ నందు పేకాట ఆడుతున్న ఆరు మంది వ్యక్తుల అరెస్ట్ చేసి వారినుండి రూ. 36,020 / నగదు 10 బైకులు 11 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు.

అరెస్ట్ చూపుతున్న దృశ్యం

ఘనంగా వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

హిందూపురం డిసెంబర్ 10 ప్రభాతవార్త

శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

మున్సిపల్ వైస్ చైర్మన్, బాల యేసు కళాశాల ప్రిన్సిపల్ బలరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన భారీ కేకును అధ్యాపకులు, విద్యార్థుల మధ్య కట్ చేశారు. సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ జయప్ప, మాజీ కౌన్సిలర్ నాగభూషణ్ రెడ్డి, నాయకుల తిమ్మారెడ్డి, సిపిసి సాదిక్ తదితరులు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో వైసిపి కౌన్సిలర్లు మనస్సాక్షితో ఓటెయ్యాలి

పార్టీ గుర్తుతో గెలిచిన కౌన్సిలర్లు పార్టీకి ద్రోహం చేయవద్దు

విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు

కళ్యాణదుర్గం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ఈనెల 11వ తేదీ జరుగుతున్న మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కౌన్సిలర్లు మనస్సాక్షికి బద్ధులై ఓటింగ్ చేయాలని, పార్టీ గుర్తుతో గెలిచిన కౌన్సిలర్లు రాజకీయ అవకాశాన్ని కల్పించిన పార్టీకి ద్రోహం చేయవద్దని వైసిపి మున్సిపల్ కన్వీనర్ ఈడిగ సుధీర్ రాష్ట్ర గిరిజన విభాగం ప్రధాన కార్యదర్శి శివశంకర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుతో కేవలం నలుగురు కౌన్సిలర్లు మాత్రమే గెలిచారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకంగా 19 స్థానాలను కైవసం తీసుకుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇటీవల స్వతంత్ర అభ్యర్థితోపాటు వైసీపీకి చెందిన ఆరు మందిని టిడిపిలో చేర్చుకున్నారని అన్నారు. నిన్న రోజున సస్పెన్షన్ లో ఉన్న వైసీపీ మున్సిపల్ వైస్ చైర్మన్ తలారి రంగయ్య గొప్ప మనసుతో సస్పెన్షన్ ఎత్తివేసి పార్టీ గుర్తింపునిస్తే తల్లి రొమ్మును గుద్దిన చందంగా టిడిపి కండువా కప్పుకోవడం ఆయన రాజకీయ వ్యభిచారానికి నిదర్శనమన్నారు. కుట్రలు కుతంత్రాలు లేని స్వచ్ఛమైన నాయకుడుగా ఉన్న తలారి రంగయ్యకు ఏదో షాక్ ఇచ్చామని ప్రకటనలు చేస్తున్నారని, తరచుగా పార్టీలు మారే నైజం ఉన్న జయం పణీంద్ర టిడిపిలో చేరడంతో తలారి రంగయ్య గొప్ప మనసు తాడేపల్లికి చేరిందన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ గా పార్టీ గుర్తుతో గెలిచిన కౌన్సిలర్లు అందరూ మనస్సాక్షితో ఓటు వేసి తొలారి రంగయ్య నిర్ణయించిన చైర్మన్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్న న్యాయవాది హనుమంత రెడ్డి మాట్లాడుతూ బోయ ఆనంద్ వరువు హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆవేదనను ప్రతిపక్ష నేతగా తలారి రంగయ్య బహిర్గతం చేశారని రాజకీయ కుట్రతో ఆధారాలు సమర్పించాలని పోలీస్ శాఖ నోటీసులు జారీ చేసింది అన్నారు. నలుగురు న్యాయవాదులు ఒక మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఆధ్వర్యంలో పోలీసులు పంపిన నోటీసులకు సమాధానాలు ఇచ్చామని అయితే తలారి రంగయ్య తప్పించుకు తిరుగుతున్నాడని అసత్యపు అభాండాలు మోపుతున్నారని మండిపడ్డారు. ప్రతిరోజు సాయంత్రం టి వాకింగ్ చేయడం పట్టణ ప్రజలు గమనిస్తున్నారని అయినా తప్పించుకు తిరుగుతున్నాడని ఆరోపించడం రాజకీయ దురుద్దేశానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు భీమేష్, మండల కన్వీనర్లు నాయకులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ కు పిల్లలు దూరంగా ఉండాలి - డాక్టర్ కేశవులు

హిందూపురం డిసెంబర్ 10 ప్రభాతవార్త

ప్రసంగిస్తున్న డాక్టర్ కేశవులు

శ్రీ సత్య సాయి జిల్లా చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య వారి 35వ "సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య బడి పిల్లల జాతీయ ఆరోగ్య అవగాహనా కార్యక్రమం పట్టణం లోని శ్రీ సరస్వతి విద్యామందిర్ ఉన్నత పాఠశాల నందు బుధవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమ రాష్ట్ర కోఆర్డినేటర్, స్థానిక జిల్లా ఆస్పత్రి రిటైర్డ్ సూపరింటెండ్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్‌కేశవులు ఆధ్వర్యంలో డాక్టర్లు రామచంద్రరావు, ఆదినారాయణ హాజరయ్యారు. పిల్లల ఆరోగ్యానికి ఇంటిలో అమ్మ చేసిన ఆహారం మాత్రమే భుజించడం ఉత్తమమని , ఆరోగ్యానికి హానికరమైన రంగు, రుచి, వాసన ఇచ్చే కెమికల్స్ వున్న ఆహారం, శీతల పానీయాలు, అధిక మోతాదులో షుగర్ కలిపి వున్న పళ్ళ రసాలు(పండ్లు తినాలి)అధిక క్రొవ్వు, ఉప్పు, తీపి ఆహారానికి దూరంగా ఉండాలని డాక్టర్లు సూచించారు. నిత్యం ఒకగంట వ్యాయామంచేయాలని, మొబైల్ ఫోన్ కు దూరంగా(రోజుకు 2గంటలుమించకుండా) ఉండాలని చెప్పారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రోడ్డు ఇలా ప్రయాణం ఎలా

- గుంతలమయంగా ప్రధాన రహదారులు
- మరమ్మతులు చేయడంలో అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం
- ఇబ్బందులు పడుతున్నవాహనదారులు

శెట్టూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త

గుంతలుగా మారిన చెర్లోపల్లి ప్రధాన రహదారి

మండల పరిధిలో ప్రధాన రహదారులు ఎక్కడచూసిన గుంతలమయంగా మారాయి. వాటిని మరమ్మత్తు చేపట్టడంలో అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని మండలంలో ఎదో ఒక మూలన ప్రమాదాలు జరుగుతూ కొంతమంది ప్రాణాలు కోల్పోతూ మరి కొంతమంది ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతూ ఉన్నారు. ప్రమాదానికి గురైన వ్యక్తులు మెరుగైన వైద్యం చేయించలేక ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న వారు ఒక మూలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉండాల్సిందే. అయితే మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామం నుండి అనునిత్యం ద్విచక్ర వాహనాలు ఆటోలలోను బస్సుల్లోనూ అనేకమంది బోలెరోల్లోనూ తమ అవసరాల నిమిత్తం ప్రధాన రహదారి గుండా కళ్యాణదుర్గం కు వెళ్తుంటారు. మామూలుగానే అధికంగా ఎక్కువమంది పాదచారులుకూడా ఆ దారి వెంబడి వెళ్తుంటారు. గుంతలు కారణంగా అనేకసార్లు ప్రమాదాలు కూడా తరచూ జరుగుతూనే ఉంటాయి గుంతలు కారణంగా వాహనాలు అదుపు తప్పి ఇక్కడ చాలా ప్రమాదాలు జరుగుతుంటాయని చెర్లోపల్లి గ్రామస్థులు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు గుంతలుగా ఉన్న రోడ్లను పరిశీలించి పూర్తి స్థాయిలో రోడ్లను బాగు చేయాలని ఆగ్రామ ప్రజలు కోరారు.

విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్.ఆనంద్

వజ్రకరూరు డిసెంబరు 10 ప్రభాతవార్త

అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ ఆనంద్

విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం వజ్రకరూరు మండలం రాగులపాడు, కొనకొండ్ల గ్రామాలలోని విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్నాయన్నారు, వాటిని 15 20 రోజుల్లోపు పూర్తిచేసి, సంబంధిత శాఖ అధికారులకు అప్పగించాలన్నారు. రాగులపాడు విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం పూర్తయ్యే దశలో ఉందని, కొనకొండ్ల విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణం 20 రోజుల్లో పూర్తి చేయాలనిఅధికారులను ఆదేశించారు. ఆయా విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలకు నిధులు మంజూరు అయ్యాయని, చెల్లింపుకుకు ఎలాంటి ఇబ్బంది లేదని, భవనాలను పూర్తి చేసి బిల్ అప్లోడ్ చేయాలనన్నారు. సకాలంలో బిల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్ఎస్ శ్రీనివాస్, డిఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ నరేష్, పంచాయతీ రాజ్ ఏఈ మణిభూషణ్, ఎంపిడిఓ శివాజీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాళ్ళకేరలో స్క్రబ్ టైఫస్ కేసు నమోదు

గుమ్మఘట్ట డిసెంబర్ 10 ప్రభాత వార్త

తాళ్ళకేరలో పర్యటించిన అధికారులు

పొదలు, గడ్డి ప్రాంతాల్లో ఉండే చిన్న పురుగు చిగ్గర్ మైట్ కాటు వల్ల వచ్చే ప్రమాదకర వ్యాధి స్క్రబ్ టైఫస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయానికి దారి తీసే అవకాశం ఉందని, అయితే సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం కావచ్చని తహశీల్దార్ రజాక్ వలి, ఎంపిడిఓ జయరాములు, గుమ్మఘట్ట వైద్యాధికారి డాక్టర్ రమేష్ , డాక్టర్ సందేష్ షాలోం, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.బుధవారం గుమ్మఘట్ట మండలంలోని తాళ్ళకెర గ్రామంలో స్క్రబ్ టైఫస్ కేసు నమోదు కావడంతో అప్రమత్తమైన అధికారులు గ్రామంలో పర్యటించి నివారణ చర్యలు చేపట్టారు. గ్రామమంతా మలేథియాన్ కీటకనాశక మందుతో పిచికారీ నిర్వహించారు. వైద్యులు వివరించిన మేరకు, చిగ్గర్ మైట్ కాటు వేసిన చోట చాలా మందిలో నల్లని మచ్చ కనిపిస్తుందని, దీనిని ఎస్కార్ (Eschar) అని పిలుస్తారని తెలిపారు. ఇదే స్క్రబ్ టైఫస్‌కు ముఖ్య లక్షణమని అన్నారు. అకస్మాత్తుగా ప్రారంభమయ్యే అధిక జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయని, కొందరిలో చర్మంపై దద్దుర్లు, లింఫ్ గ్రంథుల వాపు ఉండవచ్చని చెప్పారు. సమయానికి చికిత్స తీసుకోకపోతే ఈ వ్యాధి ఊపిరితిత్తులు, మెదడు, కిడ్నీలపై ప్రభావం చూపి ప్రాణాపాయానికి దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అయితే ఇది బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కావడం వల్ల, ప్రారంభ దశలో గుర్తిస్తే యాంటీబయాటిక్స్ ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని వైద్యులు స్పష్టం చేశారు. జ్వరం తగ్గిన తరువాత కూడా డాక్టర్ సూచించిన పూర్తి మందుల కోర్సును తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలిపారు.నివారణ చర్యలుగా పొదలు, అడవి అంచులు లేదా గడ్డి ఎక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కాళ్లు, చేతులు పూర్తిగా కవర్ అయ్యే దుస్తులు ధరించాలని సూచించారు. ఇంటి మట్టూ గడ్డి, పొదలు పెరగకుండా చూసుకోవాలని, బయట నుంచి వచ్చిన వెంటనే స్నానం చేసి బట్టలు మార్చుకోవడం మంచిదని తెలిపారు. అలాగే పురుగులు కుట్టకుండా ఉండేందుకు ఇన్సెక్ట్ రిపెల్లెంట్స్ వాడవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజాక్ వలి,ఎంపిడిఓ జయరాములు, డాక్టర్ రమేష్, డాక్టర్ సందేష్ షాలోం,డాక్టర్ నాగేంద్ర ప్రసాద్,వైద్య సిబ్బంది ఏం ఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎం, మలేరియా హెల్త్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కంబదూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త

కంబదూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నేడు ఉదయం 11 గంటలకు మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సూర్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఎంపీటీసీలు,సర్పంచ్ లు , ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఎంపీపీ లక్ష్మీదేవి తెలిపారు.

పరారైన శనగల వ్యాపారస్తున్ని అరెస్టు చేసిన పోలీసులు

బెలుగుప్ప, డిసెంబర్ 10 ప్రభాతవార్త

నిందితున్ని చూపుతున్న పోలీసులు

బెలుగుప్ప మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో పరారైన శనగల వ్యాపారస్తుడు విక్రంను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్ఐ శివ పత్రికా విలకర్లతో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో శనిగలు, ధనియాలు రైతులు పండించిన పంటలను 2023 సంవత్సరంలో పట్టుకుని వ్యాపారం చేసి, రైతులు పంటలు పండించిన తీసుకుని వారికి డబ్బులు ఇవ్వకుండా రెండున్నర సంవత్సరాలు పరారీలో ఉన్నాడు. మంగళవారం గుండ్లపల్లి క్రాస్‌లో అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. రైతులకు 2.68 కోట్లు ఇవ్వాలని పోలీస్‌స్టేషన్‌లో మార్చి 2025 తేదీన రైతులు ఫిర్యాదు చేశారు. అందుకు బుధవారం డబ్బులు రైతులకు త్వరలో అందరికీ ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలకు వచ్చే గర్భిణీలకు భోజనాలు ఏర్పాటు

సమాజంలో తల్లి పాత్ర ఎంతో కీలకం ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ క్రిష్టప్ప

రొద్దం. డిసెంబర్ 10 ప్రభాతవార్త

గర్భిణీలకు భోజనాలు వడ్డిస్తున్న డాక్టర్ సోమశేఖర్

ప్రతినెల వివిధ ఆరోగ్య పరీక్షలకు వచ్చే గర్భిణీలకు భోజనాలు ఏర్పాటు చేయడం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పూర్వజన్మ అదృష్టమని సమాజంలో తల్లి పాత్ర చాలా కీలకమని ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ క్రిష్టప్ప తెలిపాడు డాక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రి సవిత ఆదేశాల మేరకు గత మూడు సంవత్సరాల ఆరు నెలల నుండి క్రమం తప్పకుండా వైద్యం కోసం వచ్చే గర్భిణీలకు పౌష్టికాహారం అందజేస్తున్నారని ఇవే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అందరి మన్ననలు పొందుతూ ఉందని పేద ప్రజల కోసమే ట్రస్ట్ నడుపుతూ ఉందని మంత్రిని కొనియాడడం జరిగింది గర్భిణీలు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు తీసుకుంటే తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశాడు ఈ కార్యక్రమంలో తిరుపాల్ నాయుడు ఆదినారాయణ లింగప్ప సిద్దన్న చెన్నకేశవులు ప్రభుత్వఆసుపత్రిసిబ్బంది ఆశవర్కర్లు పాల్గొన్నారు.

టీడీపీ కండువా కప్పుకున్న ఇండిపెండెంట్ కౌన్సిలర్ గౌతమి

సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

టిడిపిలో చేరిన స్వతంత్ర అభ్యర్థి గౌతమి

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన తలారి గౌతమి సోమశేఖర్ బుధవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ చేరారు. ఈ సందర్భంగా టిడిపి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణదుర్గం పట్టణంలో అభివృద్ధి, సంక్షేమం గుర్తించిన కౌన్సిలర్లు తమ పార్టీ విధానాలకు ఆకర్షితులవుతున్నారన్నారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన 15వ వార్డు కౌన్సిలర్ గౌతమి సోమశేఖర్ మాట్లాడుతూ కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ఎమ్మెల్యే సురేంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నా యని మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యేతో కలిసి పని చేసేందుకు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ అభివృద్ధికి సహకరించే ప్రతి ఒక్కరు తమ వెంట నడుస్తారని, గత రెండు రోజులుగా మా కౌన్సిలర్లను సైతం కులం పేరు చెప్పి రాజకీయ లబ్ధికి వాడుకోవాలని చూసారని, వైసీపీ మండల పార్టీ కన్వీనర్లు బెదిరింపులు చేస్తుండటం సోషల్ మీడియాలో చూస్తున్నామని ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి లేదని మండిపడ్డారు.. అభివృద్ధి చేయడం తెలియక కులాలను అడ్డుపెట్టికుని వైసీపీ నాయకులు తమ ఉనికిని చాటుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి ప్రతిపక్ష నేత రామ్మోహన్ చౌదరి, టిడిపి ధనుంజయ, రామరాజు, రామాంజనేయులు, కొల్లాపురి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టెట్‌పై సుప్రీం కోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలి

-ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా సహాధ్యక్షులు ఆర్.రామప్పచౌదరి

-యుటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, తహశీల్దార్‌కు వినతిపత్రం

ఉరవకొండ, డిసెంబరు 10 ప్రభాతవార్త

డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న యుటీఎఫ్ నాయకులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టెట్‌పై సుప్రీం కోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా సహాధ్యక్షులు ఆర్. రామప్పచౌదరి డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం యుటీఎఫ్ (ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు టెట్‌పై సుప్రీం కోర్టులో రివ్యూ పిటీషన్ దాఖలు చేయాలని, రెగ్యులర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం చేరుకొని అక్కడ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.రామప్పచౌదరి మాట్లాడుతూ కేంద్రం విద్యాహక్కు చట్టానికి తగు సవరణలు చేయాలన్నారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులందరూ రెండు సంవత్సరాలలోపు టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని, లేక

03ATP10_03ATP10.qxd 10-12-2025 PM 11:30 Page 1

క్యాన్సర్ తో పోరాడుతున్న బాలునికి అండగా నారా లోకేష్

ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో రూ.12లక్షలు ఎల్.ఓ.సీ ద్వారా సాయం - ఎమ్మెల్యే, మంత్రి లోకేష్ కి ధన్యవాదాలు తెలిపిన బాలుని కుటుంబం

అనంతపురం డిసెంబర్ 10 ప్రభాతవార్త

12ఏళ్ల వయసులోనే ప్రాణంతకమైన బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న బాలునికి ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. అనంతపురం నగరంలోని వేణుగోపాల్ నగర్ కు చెందిన 12 ఏళ్ల చిన్నికృష్ణ ఉదయ్ పవన్ కుమార్ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. బెంగుళూరు లోని శ్రీ శంకర క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా బాలుడికి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్, కీమోథెరపీ కోసం రూ.లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు తెలి పారు. తమకు సాయం అందించాలంటూ గత నెలలో మంత్రి నారా లోకేష్ ని అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో కుటుంబసభ్యులు కలిశారు. బాలుని గురించి తెలుసుకోవాలని మంత్రి లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటి కి సూచించారు. వెంటనే ఎమ్మెల్యే చొరవ తీసుకుని బాలుని ఆరో గ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. బాలునికి ఎలాగైనా సాయం అందిం చాలన్న ఉద్దేశ్యంతో రూ.12లక్షలు సాయం అందించేందుకు ప్రయత్నాలు చేశారు. విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన కూడా మానవత్వంతో స్పందించారు. సీఎంఆర్ఎఫ్ పరిధిలో చికిత్సలకు ముందే ఎల్.ఓ.సి ద్వారా రూ.12 లక్షలు సాయం అందజేశారు. దీనిపై చిన్నారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ బిడ్డ కోసం ఇంత సాయం చేస్తున్న మిమ్మల్ని ఎప్పటికీ మరువలేమన్నారు. బాలుడు క్యాన్సర్ నుంచి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు..

బాలుని కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

రాజ్యాంగాన్ని గురించి తెలుసుకున్నప్పుడే కాపాడుకోగలం

- మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎ.చంద్రశేఖర్

అనంతపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

మనం రాజ్యాంగాన్ని గురించి పూర్తిగా తెలుసుకోన్నప్పుడే, కాపాడుకోగ లమని విశ్రాంత అధ్యాపకులు,మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎ.చంద్రశేఖర్ తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని న్యాయ శాస్త్ర విభాగం నందు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు అధ్యక్షతన "రాజ్యాంగాన్ని అర్థం చేసుకుందాం కాపాడుకుందాం" అనే అంశంపై జరిగిన సదస్సుకు ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. సమాజంలో దేన్నైనా కాపాడుకోవా లన్నా ముందుగా దాని గురించి క్షుణ్ణంగా ఎంతో శ్రద్ధతో తెలుసుకోవాలని అన్నారు. భారత రాజ్యాంగం రూపొందించుకోవడానికి ముందు ఒక సుదీర ఘమైన స్వాతంత్ర పోరాటం జరిగిందని దాని తర్వాత 1950 జనవరి 26న రాజ్యాంగం అమలుతో భారతదేశానికి పూర్తి స్వాతంత్రం లభించిందని ఆయన అన్నారు. రాజ్యాంగం రాజ్యాంగ పరిషత్ ద్వారా ఏర్పడింది. రాజ్యా గ పరిషత్ ప్రజల చేత ఎన్నుకోబడిందని కావున రాజ్యాంగం అంటే ప్రజలని అర్థమని ఆయన అన్నారు. అందుకు రాజ్యాంగం గురించి తెలుసుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సమాజం స్థిరంగా ఉండాలి లేదా ముందుకు వెళ్లాలి ఇవి జరగాలంటే సమర్థవంతమైన రాజ్యాంగం ఎంత అవస రమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు రెండు నెలల పాటు భారత రాజ్యాంగంపై ప్రచార కార్యక్ర మాన్ని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతుందని అందులో మీరంతా భాగస్వా ములు కావాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ విద్యార్థు లకు తెలియజేశారు. దేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగం కల్పిం చిందని దీని పట్ల మనకు అవగా హన ఉన్నప్పుడే నిరభ్యంతరంగా దేన్నైనా ప్రశ్నించగలుగు తామని ఆయన అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని అధ్యయ నం చేయడమే కాక అర్థం చేసు కోవాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం ఈ నెల 14న ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్లో జరుగుతున్న రిటైర్డ్ జస్టిస్ చంద్రు(జై భీమ్ ఫేమ్) కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విద్యార్థుల సమక్షంలో ఆవి ష్కరించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో న్యాయ శాస్త్ర విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.శ్రీరాములు అధ్యాపకులు హుస్సేని జెవివి రాష్ట్ర అడి ట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ నగర అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్‌రెడ్డి, తిరుపాల్, కోశాధికారి రామిరెడ్డి, నాయకులు రామాంజనేయులు, బాల రం గయ్య, ప్రసాద్, లక్ష్మినారాయణ, శాంతరాజు, సాయి, కుళ్లాయప్ప, రాజే ష్, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎ.చంద్రశేఖర్

మ్యాచ్‌ల నిర్వహణలో బాల్‌బాయ్స్ ఎంతో కీలకం

- ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 10 ప్రభాతవార్త

మ్యాచ్‌ల నిర్వహణలో బాల్ బాయ్స్‌ది ఎంతో కీలక పాత్ర అని ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి పేర్కొన్నా ర్రు. ఆర్డిటి క్రీడీ మైదా నంలో గతంలో జరిగిన జిల్లా రా ష్ట్ర మ్యాచ్‌లకు బాల్‌బాయ్స్‌గా వ్యవహరించిన క్రీడాకారులకు ఏఎస్‌వి సెంటర్ ఆధ్వర్యంలో షూ అందిం చారు. కార్యక్రమం లో ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి హాజరై వాటిని క్రీడా కారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల నిర్వాహణతోపాటు క్రీడల జట్ల ఎంపికలో తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం అన్నారు. క్రీడా కారులకు ఏఎస్‌వి సెంటర్ ఆధ్వర్యంలో షూ అందించడం అభినం దనీయ మన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌వి సెంటర్ కోచ్ లు ప్రవీణ్, మధునా యక్, ఇదాయతుల్లా, జోషి, పేరెంట్స్ వర్ల శంకర్, గిరి, చంద్రశేఖర్, రమేష్, శేఖర్, ముత్యాలు, బాషా తదితరులు పాల్గొన్నారు.

బాల్‌బాయ్స్‌కు షూ అందిస్తున్న ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి

ఆటల్‌మోదీ సుపరిపాలన యాత్ర విజయవంతం చేయాలి

కూడేరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ కూడేరు మండల కమిటీ అధ్యక్షులు నాగరాజు, ఇంచార్జ్ చావన్ రంజిత్ కుమార్ నాయక్,జనసేన మండల అధ్యక్షులు నగేష్ ఆధ్వర్యంలో అటల్ మోడీ సుపరిపరిపాలన యాత్ర ఎన్డీఏ కూటమి నాయకుల సారథ్యంలో, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్ మాధవ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సూచనల మేరకు కూడేరు మండలం యందు గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. అటల్ మోడీ సుపరిపాలన యాత్ర డిసెంబర్ 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఎన్డీఏ కూటమి నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యేలు మంత్రులతో సహా కూటమి పార్టీల నాయకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అలాగే అనంతపురం యందు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతిని పురస్కరించుకొని విగ్రహావిష్కరణ ఉంటుందని కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, బిజెపి ఇంచార్జ్ జవాన్ రంజిత్ కుమార్ నాయక్ ఎన్డీఏ కూటమి నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కోర్రకోడు గోపాల్, రామాంజనేయులు, సీనియర్ నాయకులు నారాయ ణపురం రామాంజనేయులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకటేష్ నాయక్, దళిత మోర్చా నాయకులు శ్రీనివాసులు, బాలకృష్ణ, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎర్రిస్వామి, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు అనంతలో సిపిఐ వందేళ్ళ వేడుకలకు తరలిరండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పిలుపు

అనంతపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల పక్షాన ఉద్యమాలు కొనసాగిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ అనంతపురం కేంద్రంలో గురువారం వేడుకలు నిర్వహిస్తున్న సందర్భంలో వామపక్ష భావజాలం కలిగిన ప్రతి ఒక్కరూ తరలి రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పిలుపునిచ్చారు. అనంతపురంలోని లలిత కళా పరిషత్ ప్రాంగణంలో జరిగే సిపిఐ భహిరంగ సభ, కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం సమాజ శ్రేయస్సు కొరకు శ్రమించిన వారిని స్మరించుకుం టూ ఆ అమరవీరుల కుటుంబాలను గౌరవంగా సన్మాన కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా సిపిఐ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య పాల్గొంటున్నారని జగదీష్ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర్య పోరాటంలో అగ్ర భాగాన నిలిచి అనేక మంది ప్రాణ త్యాగాలు చేశారని స్వాతంత్ర్య అనంతరం కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. గ్రామ గ్రామాన పేదల పక్షాన పోరాటాల నిర్వహి స్తూ ప్రభుత్వాలకు ప్రజలకు అను సం ధానంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పని చేశారన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం మను గడ కోసం, స్వతంత్ర భారత దేశం కోసం అనేక మంది జైళ్లకు వెళ్లార న్నారు.

అనేక త్యాగాలు చేసిన మహనీయుల సన్మాన కార్యక్రమ లో సిపిఐ శ్రేణులు పాల్గొనాలని జగదీష్ కోరారు. విలేకరుల సమా వేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయ ణస్వామి, జిల్లా సహాయ కార్య దర్శి చిరుతల మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామ కృష్ణ, తలారి నారాయణ స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగ మయ్య, శ్రీశైలం రాజేష్ గౌడ్, ఈ.కుళ్లాయిస్వామి, నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నేత రామకృష్ణ

శరవేగంగా అభివృద్ధి పనులు : ఎంపిడిఓ భాస్కర్

శింగనమల,

డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని అలంకరా యుని పేట గ్రామంలో జిల్లా కలెక్టర్ ఉపాధిహామీ నిధుల కింద మంజూ రు చేసిన 57 లక్షలతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణాన్ని బుధవారం ఎంపి డిఓ భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులు వేగవం తంగా చేస్తూ నాణ్యతతో ఉండాలన్నారు. త్వరలోనే ఎంపి అంబికా లక్ష్మినారా యణ, బికె.పార్థసారధి, నిధుల నుంచి రూ.50 లక్షలతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం రాచేపల్లి గ్రామం సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట రాచేపల్లి పంచాయితీ కార్యదర్శి బాషా, పంచాయితీరాజ్ వర్క్ ఇన్స్ పెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త బోరులో నీరు వస్తున్న దృశ్యం

హలో యువత మేలుకో-చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో

- పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్.పి జగదీష్ - యువతలో పెరుగుతున్న వ్యసనాలపై విస్తృత అవగాహన - ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం ప్రారంభం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా యువతలో వేగంగా పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం, గుట్కా-గంజాయి-మద్యం వంటి చెడు వ్యసనాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఒక సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. హలో యువత మేలుకో - చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో" పేరుతో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను అనంతపురం జిల్లా పోలీసు అధికారి జగదీష్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి రోజూ నమోదు అయ్యే కేసుల్లో పెద్ద సంఖ్య యువతలో వ్యసనాలకు సంబంధించినవే డ్రగ్స్, గుట్కా, మద్యం వంటి ఉపద్ర వాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాదు విద్యను, ఉపాధిని, భవిష్యత్తును, కుటుం బ శాంతిని పూర్తిగా నాశ నం చేస్తున్నాయన్నారు. యువ తను వ్యసనాల బారిన పడదీ యడానికి ప్రయత్నించే మాఫి యాలు, అక్రమ వ్యాపారులపై సామాజిక జాగ్రత్త తప్పనిసరి అని పేర్కొన్నారు. కుటుంబం- పాఠశాల -పోలీసులు-సమాజం కలిసి పనిచేస్తేనే వ్యసనాలకు అడ్డుకట్ట వేయగలం" అని తెలి పారు. యువజన సంఘాలు ముందుకు వచ్చి సామాజిక బాధ్యతతో కార్యక్ర మాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సం తోష్ కుమార్ మాట్లాడుతూ. .రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కాలేజీ, ప్రతి గ్రామం, ప్రతి నగరంలో యువజన- విద్యార్థి వర్గాలలో విస్తృత ప్రచారం ప్రారంభి స్తున్నామన్నారు. వాల్‌పోస్టర్లు, అవగాహన సమావేశాలు, ర్యాలీ లు, కళాజా థాలు, సెమి నార్ల ద్వారా "వ్యసనా లన్నీ వినా శనాలకు ప్రారంభ్ అనే సందేశాన్ని ప్రతి యువ కునికి చేరుస్తాం" అని తెలిపారు. ము ఖ్యంగా వ్యసనాల వ్యాపారానికి రాజకీయ సంరక్షణ ఉండకూడదన్నారు. సమాజం జాగ్రత్తగా నిలబడితేనే యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. వ్యసనం వ్యక్తిగత సమస్య కాదు అని కుటుంబం, సమాజం, రాష్ట్రాన్ని ప్రభావితం చేసే సామూహిక ప్రమాదం అన్నారు. అందుకే ఆటలు, క్రీడలు, పుస్తకాలు, కళలు, సేవా కార్యక్రమాలు వంటి సానుకూల దారుల్లో యువతను నడిపించేందుకు మా ఉద్యమం కొనసాగుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు మరియు కార్యదర్శులు ఎం. ఆనంద్, ఎస్. శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఏ.సురేంద్ర, నాయకులు బండారు తేజ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

బెదిరింపులకు పాల్పడి, నా విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి

టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏడిపి జియం అల్తాఫ్ అలీ ఖాన్

అనంతపురం రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

గత ఐదు రోజులుగా నన్ను బెదిరి ంపులకు గురి చేస్తూ, నా విధులకు ఆటంకం కలిగిస్తున్న సురేష్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అనంత డివిజన్ ఏ డి ఏ జియం అల్తాఫ్ అలీఖాన్,తెలిపారు.ఈ సందర్భ ంగా ఆయన గార్లదిన్నే మండలం కోటంక గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి 2021వ సంవత్సరం లో పురుగు మందుల ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ 2021 లో తొలగదంతో ఆ వ్యక్తి రైతుల పొలాలకు వెళ్తూ డబ్బులు వసూలు చేసుకుని డబ్బులు ఎగ్గొట్టి, డీలర్లకు పురుగుమందుల డబ్బుఇవ్వకపోవడం ఆ డబ్బుతో మద్యం తాగుతూ జల్సా ల కు అలవాటు పడి బెదిరింపు ల కు పాల్పడినట్లు అందుకు గార్లదిన్నె రైతు ఫిర్యాదు తో గార్లదిన్నె పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడమైనది, అలానే గత శనివారం తన ఫోన్ నుంచి సహాయ వ్యవసాయ సంచాలకులు అనంతపురం వారికి వాట్స్ ఆప్ కాల్ చేసి తను ఏసిబి ఇన్చార్మర్ అని తన వాట్స్ ఆప్ కు ఏసీబీ అధికారి అయిన శ్రీ హమీద్ ఖాన్ ఫోటో ను డీపి గా పెట్టుకొని సహాయ వ్యవసాయ సంచాలకులు అనంతపురం వారికి మీరు ఎన్ ఆర్ ఫర్టిలైజర్స్ లో పట్టుకొన్న మూడు ఆటోలకు డబ్బు లు తీసుకుని వదిలేశారు అని నేను ఈ ఆటో ల కు సంబంధించి కేసు ఇంకా అనంతపురం కోర్టు లో నడుస్తున్న ది అని ఎంత చెప్పినా వినకుండా, నాకు అధిక మొత్తంలో డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేసి లేకుంటే మీ గురించి ఏసీబీ అధికారి కి చెప్తాను అని బెదిరించడమే కాక గత మూడు రోజులుగా ఫోన్ చేసి బెదిరింపు ల కు పాల్పడి నా విధులకు ఆటంకం పరిచినందులకు బుధవారం రెండవ పోలీస్ స్టేషన్ లో సురేష్ అనే వ్యక్తి పై ఫిర్యాదు చేయడం తో ,నా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు.

కోటి సంతకాల ప్రజా ఉద్యమం ర్యాలీలోరుద్రంపేటనాయకులు

అనంతపురం రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

వైయస్సార్సీపీ జిల్లాఅధ్య క్షులు అనంతవెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో వైస్సా ర్సీపీ నాయ కులు అనంత నివాసం నుంచి వైఎస్ఆర్సి పిజిల్లా కార్యాలయం వరకు ర్యాలీ బుధవా రం నిర్వహించగా ఈ ర్యాలీలో వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి రుద్రంపేట వైఎస్ఆర్సిపి నాయకులు అవేట రామ్మూర్తి, వెంకటేష్, పరందా మా, నారాయణరెడ్డి, ఎంఎస్ఎస్ షాషావలి తదితరులు పాల్గొన్నారు

కోటి సంతకాల ప్రజా ఉద్యమ ర్యాలీలో పాల్గొన్న దృశ్యం.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

రూ.3,74,324 విలువగల ఎరువుల అమ్మకాలు నిలుపుదల

అనంతపురం రూరల్,

డిసెంబర్ 10 ప్రభాతవార్త :

జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశాల మేరకు గుత్తి ఏడిఏ వెంకట రాముడు, ఏ ఓ వెంకట కుమార్ తో కలసి అనంతపురం మండలం లోని ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా భాస్కర్ అగ్రి సొ ల్యూషన్స్ దుకాణం లో 3,74, 324/ నాగార్జున ఫర్టిలైజర్ కంపెనీ వారి ఫారం ఓ లైసెన్స్‌లో లేకపోవడం వలన అమ్మకాలు నిలుపుదాల చేయడమైనదని వారు తెలిపారు.

కోటి సంతకాల ప్రజా ఉద్యమ ర్యాలీలో పాల్గొన్న దృశ్యం.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య డిమాండ్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

స్థానిక డిఇఓ ఆఫీస్ ఎదురుగా టెట్‌కు వ్యతిరేకంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు అందరూ రెండు సంవత్సరాలలోపు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ తప్పని సరిగా పాస్ కావాలని, లేకుంటే వారిని సర్వీస్ నుండి తొలగించాలని 2025 సెప్టెంబర్ 1 సుప్రీంకోర్టు తీర్పు వెలువరచింది. అయితే సదరు తీర్పు ప్రాస్పెక్టివ్‌గా కాకుండా రేట్రాస్పెక్టివ్‌గా వర్తించే విధంగా ఉన్నందున మన రాష్ట్రంలో దాదాపు లక్షమంది ఉపాధ్యాయుల భవితవ్యం ప్రమాదంలో పడిందని డిఎస్సిల ద్వారా రిక్రూట్ అయి సర్వీస్‌లో అనేక శిక్షణలు పొందిన తర్వాత కూడా సర్వీసులో కొనసాగాలంటే టెట్ పరీక్ష పాస్ కావలసిందే అని కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఉపాధ్యాయుల ఆందోళనను పరిగణనలోకి తీసుకుని సత్వరమే వారి సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేందుకు తగు చర్యలు గైకొనవలసిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి లింగమయ్య జిల్లా కార్యదర్శులు అర్జున్, ప్రమీలమ్మ సుబ్బరాయుడు, ఆడిట్ కన్వీనర్ చంద్రమోహన్, శ్రీనివాసులు, మల్లికార్జున, రమేష్, సీనియర్ నాయకులు కోటేశ్వరప్ప, సామ్సన్, తిమ్మప్ప, బాలసుబ్రమణ్యం, ఓబుళపతి, దస్తగిరి, నాగేంద్ర, ఆదిశేషులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ బంగారంతో బ్యాంకుకు టోకరా విఫల యత్నం

బ్యాంకులో తాకట్టు పెట్టేందుకు తెచ్చిన నకిలీ బంగారం

దుండగులు ఉపయోగించిన పార్చునర్ కారు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 10, ప్రభాతవార్త : స్థానిక స్టేట్ బ్యాంకులో నకిలీ బంగారంతో బ్యాంకుకు టోకరా వేసేందుకు చేసిన ప్రయత్నం విఫలం అయ్యింది. బెంగళూరుకు చెందిన కొందరు నకిలీ బంగారం ముఠా సభ్యులు పథకం ప్రకారం బ్యాంకు అధికారులను బురిడీ కొట్టించి డబ్బును తీసుకువెళ్లాలని ప్రయత్నించి పోలీ సులకు చిక్కినట్లు తెలిసింది. నకిలీ బంగారం ముఠా సభ్యులు బెం గళూరు కేఏ01 ఎమ్‌జీ 9180 పార్చునర్ కారులో వచ్చినట్లు తెలిసింది. తొలుత కొందరు గోరంట్లలోని ఎస్‌బిఐలో బంగారు తాకట్టు పెట్టేందుకు వెళ్లారు. అదే కారులో మరి కొందరు ఓడీసి ఏస్‌బిఐ బ్యాంకులో బంగారు తాకట్టు పెట్టేందుకు వచ్చారు. కాగా గోరంట్ల రుణం పొందేందుకు తెచ్చిన బంగారం నకిలీదని బ్యాంకు అధికారులు గుర్తించారు. దీంతో బ్యాంకు గేట్లు బంద్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ముఠా గుట్ట రట్టు అయినట్లు తెలిసింది. గోరంట్ల బ్యాంకును సమాచారం అందుకున్న ఓడీసి బ్యాంకు అధికారులు అప్రమత్తమై గుర్తించి బా ్యంకు గేట్లు మూసివేశారు. అయితే ఒక్కరు పట్టుబడి మరొకరు తప్పించుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నలుగురు నకిలీ బంగారం ముఠా సభ్యులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. గతంలో కూడా ఓడీసి బ్యాంకులో మం డలానికి చెందిన ఒ వ్యక్తితో నకిలీ బంగారం తాకట్టు పెట్టి రూ 30 లక్షల వరకూ రుణం పొందినట్లు తెలిసింది. నకిలీ బంగారం విషయమై ఇప్పటి వరకూ పోలీసులు, బ్యాంకు అధికారుల కానీ ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ చేస్తున్నట్లు తెలిసింది. నకిలీ ముఠా సభ్యులు ఎవరు ఏంటీ అన్నది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురంలోని స్థానిక ఎస్ఎస్ బిఎన్ డిగ్రీ కళాశాలలోని కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల ఆధ్వర్యంలో డిసెంబర్ 10, 2025 బుధవారం వ్యక్తిత్వ వికాస కార్యక్ర మం ప్రిన్సిపల్ డాక్టర్ సి.స రిత ఆధ్వర్యంలో నిర్వహించబ డింది. ఈ కార్యక్రమానికి డా. ఆర్.వర ప్రసాద్, (అసోసియేట్ ప్రొఫెసర్, ఎస్ఎస్జిఎస్ డిగ్రీ కళాశాల గుంతకల్) ముఖ్య వక్తగా పాల్గొని జీవితంలో వ్యక్తిత్వ వికాస ప్రాముఖ్యతను వివరించారు. ఆత్మ విశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సానుకూల దృక్పథం, సంభాషణ నైపుణ్యాలు, స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసం కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

వంద రోజుల యాక్షన్ ప్లాన్ జిల్లా అబ్జర్వర్‌గా సుబ్బారావు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుండి వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తున్నారు. ఈ యాక్షన్ ప్లాన్‌ను పర్యవేక్షణ చేయడానికి జిల్లా, మండల స్థాయి అధికారులకు ఒక్కొక్క పాఠశాల బాధ్యతలను అప్పగించారు. అదే విధంగా జిల్లాస్థాయిలో మానిటరింగ్ కమిటీ కూడా ఏర్పాటు చేశారు. అలాగే వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలును పర్యవేక్షణ చేయడానికి విద్యాశాఖ కమిషనర్ జిల్లా అబ్జర్వర్లను నియమిస్తూ ఈ నెల 9న

04ATP10_04ATP10.qxd 10-12-2025 PM 11:12 Page 1

అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు గంజిమల దేవి

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) డిసెంబర్ 10 ప్రభాతవార్త:

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి అర్బన్ పరిధిలోని ఎనుములపల్లి 2 అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమల దేవి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం లో కార్యక్రమాల అమలు, సేవల అందుబాటు మరియు ఆహార పదార్థాల నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు. పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమం, పిల్లలకు అందజేస్తున్న ఆహార పదార్థాలు, ఫుడ్ స్టాక్ రికార్డులు తదితర అంశాలను ఆమె తనిఖీ చేశారు.అంగన్వాడీ కేంద్రంలో ఉన్న ఫుడ్ రిజిస్టర్ మరియు ఫిజికల్ స్టాక్‌ను క్రాస్‌చెక్ చేయగా సరిపోలినట్లు గుర్తి ంచారు. కోడిగుడ్ల తూకం వేసి పరిశీలించినప్పుడు మొత్తం 1600 గ్రాములు వచ్చినట్లు అధికారులు తెలిపారు. బరువు సరిగా ఉండటం ప్రశంసనీయమని ఫుడ్ కమి షన్ మెంబర్ పేర్కొన్నారు. అలాగే పప్పు పాకెట్లపై ఉన్న మాన్యుఫాక్చరింగ్ తేదీలను పరిశీలించగా అన్నీ సక్రమంగా ఉన్నట్లు తెలిపా రు. సెంటర్‌ను సందర్శించే సందర్భంగా సూపర్వైజర్లు ఫిజికల్ బ్యాలెన్స్‌ను బుక్ బ్యాలెన్స్‌ తో తప్పనిసరిగా సరిపోల్చాలి అని సూచించారు.అనంతరం పుట్టపర్తి పట్టణంలోని కుమ్మరిపేట రేషన్ షాప్ (కోడ్: 1249038) ను కూడా ఫుడ్ కమిషన్ సభ్యులు సందర్శించారు. రేషన్ కార్డు దారులకు నిత్యావసర వస్తు వులు ఎలా పంపిణీ చేస్తున్నా రన్న విషయాన్ని ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా, నియ మ నిబం ధనలకు

అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

అనుగుణంగా ఉండాలని అధికారులు సూచించారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం కా వాలని అధికారులతో పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో పుట్ట పర్తి సిడిపిఒ ఇ.జయంతి, ఐసిడి ఎస్ సూపర్వైజర్ ఎం. సుజాత మ్మ, సివిల్ సప్లయ్స్ డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీనరసమ్మ, జాన్సీ, సులోచన, శైలజ, రామేశ్వరి పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఏపి ఫుడ్ కమీషన్ సభ్యురాలు గంజి మలాదేవి

లేపాక్షి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని ఏపి ఫుడ్ కమీషన్ సభ్యురాలు గంజి మలాదేవి బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లక్ష్మీనర సింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు ఆలయ అతిథి మర్యాదలతో ఆమెకు ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ చరిత్రను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అతిథి మర్యాదలతో ఆమెను ఘనంగా సత్కరిం చా రు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆసిస్టెంట్ మేనేజర్ సాయిగణేష్, ఏఎస్ఓ సింధు, తూనికలు కొలతల అధికారులు శివశంకర్, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంఈఓ నాగరాజు, కుళ్లా యప్ప, సిఎస్‌డిటి మోహన్‌నాయక్, విఆర్ఓలు రాజేష్, హరిత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శిస్తున్న ఏపి ఫుడ్ కమీషన్ సభ్యురాలు



ఆలయ చరిత్రను వివరిస్తున్న దృశ్యం

బెదిరింపు సంస్కృతి మీకే చెల్లుతుంది

- మీలా అక్రమ బిల్లులు చేసుకోలేం - మాజీమంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి

శ్రీసత్యసాయి జిల్లా , డిసెంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:

బెదిరింపుల సంస్క ృతి అనేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికే చెల్లుబాటు అవుతుందని, అక్రమంగా, తప్పుడు మార్గంలో నీలాగా మేము బిల్లు చేసుకోలేమని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని ఉద్దేశించి మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వ్యంగాస్త్రాలు సంధించారు. బుధవారం సాయంత్రం పుట్టపర్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పల్లె దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిపై మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ, బెదిరింపులు సంస్క ృతి నీకు మీ నాయకుడికే చెల్లు బాటు అవుతుందని అలాంటి బెదిరింపులు చేసే సంస్క ృతి మాకు గానీ మాపార్టీ వారికీ గానీ లేదన్నారు. భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి వేడుకల సందర్భంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు సంబం ధించి నవంబర్ 17వ తేదీ జాయింట్ కలెక్టర్ సూచన మేరకు ఆన్లైన్లో టెండర్ల ను పిలవడం జరిగిందన్నారు. విషయ పరిజ్ఞానం లేకుండా, ఎటువంటి వివరాలు తెలుసుకోకుండా మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతిని బిల్లుల కోసం బెదిరిస్తున్నామని ఆరోపించడం సరైనది కాదన్నారు. నీవు చేసిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ జరిపించడానికి సిద్ధంగా ఉన్నానని, నీవద్ద ఉన్న ఆధారాలను పంపించాలని శ్రీధర్ రెడ్డికి మాజీ మంత్రి సవాల్ చేశారు. 2029 ఎన్నికలలో మీరు అధికారంలోకి వచ్చేది జరగదని, పుట్ట ర్తిలో ఏదైనా అభివృద్ధి చేయాలంటే తాము మాత్రమే చేయగలమన్నారు. పుట్టపర్తి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబులపతిని కోరగా, మా సమన్వయకర్త శ్రీధర్ రెడ్డి సహకరించవద్దని బెదిరిస్తున్నాడని ఆయన వాపోయాడన్నారు.నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా నిర్మాణాలు చేసుకో వచ్చనన్న విషయం నీకు తెలియదా? అని ప్రశ్నిస్తూ పుట్టపర్తిలోని పశు వైద్యశాల, ఆర్టీసీడిపో, విద్యుత్ కార్యాలయం పాటు హాస్టల్స్ ఇరిగేషన్ భూములలో నిబంధనల మేరకే నిర్మించామన్నారు. సిఎస్ఆర్ నిధులతో చిత్రావతి నది ఒడ్డున పార్కు నిర్మాణం జరిగిందన్నారు. వాటికి ఎలా బిల్లులు పెడతారని శ్రీధర్ రెడ్డి ని ప్రశ్నించారు. ఇప్పటికే తాగునీటి కొరకు 135 కోట్లు వెచ్చించడం జరిగిందని, అవసరం మేరకు నూతన బోరు బావులు త్రవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నియో జకవర్గంలోని ప్రతి గ్రామంలో తాగునీటితోపాటు వీధిలైట్లు, రోడ్లు నిర్మాణాలను పూర్తిచేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామ న్నారు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండ లాలను కలుపుతూ పర్యా టక కేంద్రంగా అభివృద్ధి చేయ డాని కి ప్రణాళిక లు సిద్ధం చేస్తు న్నామని, పుట్టపర్తి పట్టణం లోని సత్యమ్మ దేవాలయం నుం చి గణేష్ కూడలి వరకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఎటువంటి ఆందోళనలు, ర్యాలీలు, ధర్నాలు చేయకుండా నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్ని పార్టీల వారు సహకరి ంచాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఏ నాయకుడి విగ్రహాలు ఉండకూడదని కేవలం సత్యసాయిబాబా విగ్రహాలు మాత్రమే ఉండాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అనవసరమైన మాటలు మాట్లాడు తున్నారని, పుట్టపర్తి అభివృద్ధిని అడ్డుకుంటున్న నిన్ను ఇక్కడి ప్రజలు క్షమించరన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పుట్టపర్తి అభివృద్ధికి సహకరి ంచాని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరి గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, లైవ్ స్టాక్ డైరెక్టర్ యశోద, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

ఉద్యాన పంటల ఉత్పత్తి ఎగుమతి కోసం తాడిపత్రి నుంచి ఢిల్లీ, ముంబైలకు నిత్యం రైలు నడిపేలా చర్యలు తీసుకోవాలి

- గుంతకల్లు రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తని కోరిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్లు రైల్వే డిఆర్ఎం కార్యాలయంలో బుధవారం డిఆర్ఎం చంద్రశే ఖర్ గుప్తతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యాన పంటల ఉత్పత్తి ఎగుమతి కోసం జిల్లా లోని తాడిపత్రి నుంచి ఢిల్లీ మార్కెట్‌కు, ముంబై పోర్టులకు ఏడాది పొడవునా నిత్యం రైలు నడిపేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో చీని, అరటి, మామిడి, దానిమ్మ, పుచ్చకాయ ఉద్యాన పంటలకు సంబంధించి 72,018 హెక్టార్లలో 19,22,282 మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తి అవుతోందని, అందులో ఉత్తర రాష్ట్రాలకు మార్కెట్ చేయబడిన ఉత్పత్తి 10,70,828 మెట్రిక్ టన్నులు ఉంటుందని, ఎగుమతి చేయబడిన ఉత్పత్తి 1,87,104 మెట్రిక్ టన్నులు ఉంటుందని, మొత్తం రూ.3,470 కోట్ల ఉత్ప త్తి విలువ ఉంటుందన్నారు. జిల్లా ఉద్యానవన పంటలకు అపారమైన సామ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఓ.ఆనంద్

ర్థ్యాన్ని కలిగి ఉందని, ఇక్కడ 1,10,324 హెక్టార్ల విస్తీర్ణం లో పండ్ల జాతులు, కూరగా యలు, సుగంధ ద్రవ్యా లు, పువ్వులు, ఇతర ఉ ద్యాన వన పంటలు పెరుగుతాయని తెలి పారు. తాడిపత్రి నుంచి ఉద్యాన పంటల ఉత్పత్తి ఎగు మతి కోసం రైలు నడిపేలా చూ డాలని కోరారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ ఈ విషయం గురి ంచి పూర్తిగా చర్చించి ప్రణాళికలు రూపొందిం చడానికి ఎగుమతిదారులు, కొనుగోలుదారులతో, యంత్రాంగంతో సమావేశం పెట్టుకుంటామని అన్నారు.

పోస్టాఫీసుల పునరావృత మార్పుల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆశాఖ దృష్టికి

అనంతపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పార్లమెంట్ పరిధిలోని కూడేరు, కంబదూరు, గుత్తి మండ లాలలో పోస్టాఫీసుల పునరావృత మార్పుల వల్ల ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులను ఎంపీ అంబికా లక్ష్మినారాయణ పార్లమెంట్‌లో కేంద్ర కమ్యూ నికేషన్స్ మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. అనంతపురం పార్లమె ంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, కూడేరు, కంబదూరు, గుత్తి మండ లాల లో పోస్టాఫీసుల పునరావృత మార్పుల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఎంపీ ఈ మండలాలలో శాశ్వత పోస్టాఫీస్ భవనాలు లేకపోవడం వల్ల ప్రజలు అత్యవసర పోస్టల్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్ప డుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. శాఖ ఇప్పటికే సొంత భూ ములు కలిగి ఉన్నప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం వల్ల సేవలు అందు బాటు ఆలస్యం కావడమే కాదు, ఆ భూములు ఆక్రమణకు గు రయ్యే ప్రమాదం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ మేం ర్కు లోక్ సభలో ఎంపీ ప్రస్తా వనపై స్పందించిన కేంద్ర కమ్యూని కేషన్స్ రాష్ట్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్, కూడేరు, కంబదూరు, గోతి మం డలాలలో ఉన్న శాఖ స్థలాలలో శా శ్వత పోస్టాఫీస్ భవనాల నిర్మాణ ంపై సమీక్ష చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

పిపిపికి అన్ని వర్గాలు వ్యతిరేకం

- కోటి సంతకాల విజయవంతమే ఇందుకు నిదర్శనం - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు అన్ని వర్గాలు వ్యతిరేకమేనని వైసిపి ఆధ్వర్యంలో సేకరించిన కోటి సంతకాల కార్యక్రమం విజయవంతమే ఇందుకు నిదర్శనమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమం ప్రతులను బుధవారం అర్బన్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కార్యాలయానికి తరలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీంతో కలిసి ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. పెద్ద ఎత్తున పార్టీ నేతలు బైక్ ర్యాలీగా జిల్లా కార్యాలయం వరకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైసిపి హయాంలో పేదలందరికీ వైద్య సేవలు అందించా లన్న సంకల్పంతో 17 మెడికల్ కళాశాలలకు నాటి ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి శ్రీ కారం చుట్టారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబా బునాయుడు తన స్వార్థ ప్ర యోజనాల కోసం పిపిపి విధా నంలో మెడికల్ క ళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తునా ్నరన్నారు. దీనికి వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన ఉద్యమానికి ప్ర జా మద్దతు అనూహ్యంగా లభించిందన్నారు. స్వచ్ఛంద ంగా ప్రజలు పాల్గొని పిపిపి విధానానికి వ్యతిరేకంగా సంత కాలు చేశారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ ఆలో చన విధానాన్ని మార్చుకోక పోతే కోటి సంతకాలే కూటమి ప్రభుత్వానికి ఉరి తాళ్లుగా మారుతాయని హెచ్చరి ంచారు. కార్యకర్తలు ప్రజల సహకారం తోనే కార్యక్రమం విజయ వంతం అయిందని, కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఆయన కృతజ్ఞతలు తెలియ జేశార. అదే విధంగా ఈ నెల 15న జిల్లా కేంద్రం నుంచి విజయ వాడకు కోటి సంతకాల ప్రతిమలు ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లి వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్‌కు అందించడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో పలువురు వైసిపి ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

కోటి సంతకాల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

18 నెలల్లో రూ.2.60 లక్షల కోట్లు అప్పు చేసిన కూటమి ప్రభుత్వ..!

- మెడికల్ కాలేజీల పూర్తీకు రూ.5వేల కోట్లు నిధులు లేకపోవడమేంటి ? - మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేదలకు దూరం కానున్న విద్య, వైద్యం - మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి

- కోటి సంతకాల్లో భాగంగా సేకరించిన 62వేల సంతకాలు ప్రతులు అనంతకు - అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి, కూడళిలో బహిరంగ సభ - హాజరైన వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ, పార్లమెంటు పరిశీలకులు, యువనేత

ఉరవకొండ, డిసెంబరు 10 ప్రభాతవార్త

రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల కాలంలోనే 2.60 లక్షల కోట్ల రూపాయలను అప్పులు తెచ్చిందని అయితే 17 మెడికల్ కాలేజీల నిర్మాణాల పూర్తీకు కేవలం 5వేల కోట్ల రూపాయలు నిధులు లేవంటూ ప్రైవేటుకు ధారాదత్తం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం ద్వారా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమ ంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్.జగ న్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ పూర్తీ సం దర్భంగా బుధవారం ఉరవకొండ పట్టణంలో బహిరంగ సభ జరుగగా ఆయనతోపాటు అనంతపురం పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి, ఉరవకొం డ నియోజకవర్గ పరిశీలకుడు తాడిపత్రి రమేష్‌రెడ్డి, విద్యార్థి విభాగం రాయలసీమ జోన్ వర్కింగ్ ప్రసిడెంట్ వై.ప్రణయ్‌రెడ్డి హాజర య్యారు. పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం అక్కడే సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం అయితే రాబోవు రోజుల్లో పేద, మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారని, ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారుతుందన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కేంద్రాన్ని ఒప్పించి జిల్లాకో వైద్య కళాశాల, అనుబంధంగా ఆసుపత్రిను మంజూరు చేయించుకొని వచ్చి 17 కాలేజీల నిర్మాణం చేపట్టారన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన బా ధ్యతను చంద్రబాబు ప్రభుత్వం విస్మరించి కార్పొరేట్లకు మేలు చేకూర్చడానికి ఇది వరకే వివిధ రాష్ట్రాల్లో విఫలమైన పీపీపీ విధానాన్ని తెరపైకి తెచ్చి ప్రైవేటుకు అప్పగిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలో 62వేల

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ పట్టణంలో నిర్వహించిన ర్యాలీ

సంతకాలు సేకరి ంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పంటలకు గిట్టుబాటు ధరలేక అన్నదాతలు పడుతున్న కష్టాలు, బలవన్మరణాలు ఈ గుడ్డి ప్రభుత్వానికి కనబడ టంలేదని విమర్శించారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా మద్యం బెల్టు షాపులు, పేకాట స్థావరాలను ప్రోత్స హిస్తోందని వాపోయారు. బహిరంగ సభ అనంత రం సంతకాల ప్రతులను ప్రదర్శించి వాటిని జండా ఊపి ప్రత్యేక వాహన ంలో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయానికి తరలించారు. 13న జిల్లా కేంద్రంలో అన్ని నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రతులను ప్రదర్శించి పార్టీ కేంద్ర కార్యాల యానికి తరలించనున్నారు. ఈ కార్యక్ర మంలో ఉరవకొండ, కూడేరు ఎంపీ పీ ఎం.నరసింహులు, పి.నారా యణరెడ్డి, ఏఎంసీ మా జీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, పార్టీ బాధ్యులు, ఈడిగ ప్రసాద్, జి.ఎర్రిస్వామిరెడ్డి, మూల గిరిపల్లి ఓబన్న, నాయకులు ఎం.బసవరాజు, ఏ.సి.ఎర్రిస్వామి, కరణం భీమిరెడ్డి, బైరెడ్డి రామచం ద్రారెడ్డి, మల్లెల జగదీష్, శ్రీరాములు, దయ్యాల నాగరాజు, గోవిం దనాయ క్, బి.ఆసీఫ్, పామిడి జాకీర్, బెలగల్ షమ్ము, తన్వీర్, డిష్ సురే ష్, వడ్డే ఆంజినేయులు, చిన్న భీమా, పచ్చిరవి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి

అమడగూరు. డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఆమడగూరు మండలం సోలుకుంట్లకు చెందిన వెంకటరెడ్డి తల్లి సుభద్రమ్మ (82) ఈ నెల 1వతేదీన మృతి చెందారు. బుధవారం జరిగిన సుభద్రమ్మ వైకుంఠ సమారాధనలో ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వెంకటరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారితో పాటు మాజీ మంత్రి సోదరుడు పల్లె చంద్రశేఖర్‌రెడ్డి, కన్వీనర్ గోపాల్‌రెడ్డి, తదితరులు వెంకటరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు.

వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

గుంతకల్లు, డిసెంబర్ 10, ప్రభాతవార్త

పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో తయారు చేసిన 100 శాతం ప్రణాళిక కార్యచరణలో భాగంగా బుధవారం ఆయన గుంతకల్లులో పర్యటించారు. పట్టణంలోని డాక్టర్ సరోజినీనాయుడు పురపాలక బాలికల ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాలికలకు పాఠాలు బోధించారు. మ్యాథమెటిక్స్‌లో త్రికోణమితి అని చాప్టర్‌లో ఒక ప్రాబ్లం ఇచ్చి సాల్వ్ చేయాలని విద్యార్థులకు సూచించారు. కొంతమంది విద్యార్థులు సరిగ్గా చేయకపోవడంతో బోర్డుపై తానే ప్రాబ్లం సాల్వ్ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వజ్రకరూరు మండలంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లను పరిశీలించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 149 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను మంజూరు చేసిందని, వాటిని మూడు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



. బాలికలకు పాఠాలు బోధిస్తున్న కలెక్టర్

ల్యే సోదరుడు మండల ఇన్‌చార్జ్ గుమ్మ నూరు నారాయణస్వామి, ఆర్డీవో శ్రీనివాస్, డిఎల్‌డిఓ విజయలక్ష్మి, తహశీల్దార్ రమాదేవి, మండల విద్యా ధికారి సుబ్బరాయుడు, టిడిపి నాయకులు తలారి మస్తానప్ప, బిజెపి నాయకురాలు వనగొంది విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

30 తులాల బంగారం, 3 కేజీల వెండి స్వాధీనం - ఒక్కడి పైనే 55 కేసులు

హిందూపురం డిసెంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర దోపిడి దొంగల ముఠాను హిందూపురం గ్రేడ్ సిఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు. తాళం వేసిన ఇళ్లే టార్గెట్ చేసుకొని పగలు రెక్కి రాత్రి చోరీలకు పాల్ప డుతున్న దొంగల అరెస్టుకు సంబంధించి స్థానిక అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడి ంచిన వివరాలు ఇలా ఉన్నాయి. డి.ఎస్.పి మహేష్ హాజర య్యారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని హిందూపురం ప్రాంతంతో పాటు జిల్లాలోనే పలు ప్రాంతాలలో ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను అరెస్టు చేయడంతో తోపాటు వారి నుండి 40 లక్షలు విలువ చేసే, 309.13 గ్రాముల బంగారు ఆభరణాలు, 3010 గ్రాముల వెండి ఆభరణాలు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకు న్నట్లు చెప్పారు.

ముద్దాయిల వివరాలు.. గుంటూరు పట్టణానికి చెందిన వాడు ప్రస్తుతం పరిగి మండలం గొల్లపల్లిలో నివసిస్తున్న బండి కాళ్ళ రత్నరాజు అలియాస్ తేజ(39) పై 55 కేసులు ఉన్నాయి. అదేవిధంగా హిందూపురం మండ లం హనుమేపల్లి కి చెందిన ఎస్.ఎన్ బాబు ప్రసాద్(37) గౌరీబిదనూర్ విద్యురాసత్వంలో నివసిస్తున్నాడు. సంతే బింద నూరుకు చెందిన గంగరాజు (35), ఉప్పర సురేష్(39), గౌరీబిదనూరు తాలూకా అలకాపురం వాసి సిద్దిక్(35) అరెస్టు అయ్యారు. 2023 నుండి డిసెంబర్ 2025 వరకు హిందూపురం సబ్ డివిజన్ పరిధిలో జరుగుతున్న అనేక ఇంటి దొంగత నాలపై నిఘా ఉంచగా దొంగతనాలపై ఫిర్యాదులు అందాయి. వీటి ఆధారంగా కేసులు నమోదు చేయడం జరిగింది. గత 20 రోజులుగా పట్టణంలో నిఘా పెట్టి, అనుమానితులను విచారి స్తూ, నేర స్వభావం

వివరాలు వెల్లడిస్తున్న ఎస్.పి.

స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

ఆధారంగా వారి యొక్క కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచి దానికి అత్యాధునిక సాంకేతికను ఉపయోగించి అప్ గ్రేడ్ సిఐ అంజినేయులు కి రాబడిన పక్క సమాచారంతో 5 మంది ముద్దాయిలను అరెస్టు చేశారని చెప్పారు. ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవడం ద్వారా వారు బయటికి వెళ్లినప్పుడు సెల్ఫోన్ ద్వారా తమ ఇంటి భద్రతను చూసుకోవచ్చని,